

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## లైసెన్స్ తుపాకులు ఉన్న వ్యక్తులు
## స్థానిక పోలీసుస్టేషన్లలో అప్పగించాలి : సిపి విజయ్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్థానిక సంస్థల సాధారణ(గ్రామపంచాయతీ) ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలో లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వెంటనే స్థానిక పోలీసు స్టేషన్లల్లో ఈనెల 29లోపు డిపాజిట్ చేయాలని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పూర్తియైన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకోవాలన్నారు.29లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలనుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రజలు,ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని సరిహద్దు పోలీసు స్టేషలలో 5 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని 24 గంటలు వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.

## రెండో విడత ఎన్నికలకు 30న నోటిఫికేషన్ విడుదల : ఎంపిడివో

**రామాయంపేట, నవంబరు 28, ప్రభాతవార్త :**
మండలంలోని 16 గ్రామపంచాయతీలకు రెండవ విడత ఎన్నికలు జరపనున్నట్లు ఎంపీడీవో షాజీలొద్దీన్ తెలిపారు. 16 గ్రామ పంచాయతీలలో 136 వార్డులకు సంబంధించి ఈనెల 30వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మూడు క్లస్టర్లవారీగా విద్యార్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తామని. ఎంపీడీవో కార్యాలయంలో ఒక కౌంటర్, మహిళా శ్రీ శక్తి భవనంలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 16 గ్రామపంచాయతీలకు గాను రెండు బిసి, మూడు ఎస్టి, నాలుగు ఎస్సీ, ఏడు గ్రామ పంచాయతీలను జనరల్ గా కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 30 నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, డిసెంబర్ 3 4వ తేదీల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామని, ఐదవ తేదీన అభ్యంతరాలు పరిశీలిస్తామని తెలిపారు. ఆరవ తేదీన ఉపసంహరణ, చివరి జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జనరల్ సర్పంచ్ అభ్యర్థులకు 2000, బిసి, ఎస్టి ,ఎస్సీలకు వెయ్యి రూపాయల నామినేషన్ ఫీజు చెల్లించాలని, వార్డు సభ్యులకు 500, రిజర్వు స్థానాలకు 250 నామినేషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు.



ఎస్ఎస్‌టి శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## పారదర్శకంగా విధులు నిర్వహించాలి
### సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హైమావతి

**బెజ్జంకి, నవంబరు 28, ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి శివారులో రాజీవ్ రహదారిపై ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టి శిబిరాని సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.హైమావతి గురువారం రాత్రి తనిఖీ చేశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌ను తనిఖీచేసి కలెక్టర్ సంతకం చేశారు. రాష్ట్ర ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం 24 గంటలు ప్రతి వాహనాన్ని తనిఖీచేయాలని ఆదేశించారు. అలాగే మొత్తం ప్రక్రియ వీడియో తీయాలని ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పాదరదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఆదేశించారు.

**ఎస్ఎస్‌టి శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్...**

**ములుగు, నవంబరు 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వంటి మామిడి రాజీవ్‌రహదారిపై ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, తనిఖీ చేసే సమయంలో వీడియో రికార్డ్ చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 96 వాహనాలను తనిఖీ చేసినట్లు పోలీస్ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. వాహనాల తనిఖీ చేసే సమయంలో మిగతా వాహనాలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలోని చిన్నతిమ్మాపూర్ క్లస్టర్‌లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో స్వర్ణకుమారి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

**నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

**గజ్వేల్ టౌన్, నవంబరు 28 (ప్రభాతవార్త):** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామపంచాయతీలో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిమ్మనగూడ క్లస్టర్‌లో రిమ్మనగూడ, బూర్గుపల్లి, కొడకండ్ల గ్రామాల నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమావళిని పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని స్టేజ్ 1,2 ఆర్‌ఓలను ఆదేశించారు. అభ్యర్థి గ్రామపంచాయతీలోకి వచ్చిన సమయం సైతం రికార్డులో నోట్ చేసుకోవాలని, సాయంత్రం 5 గంటలలోపు ఎంత మంది నామినీలు లైన్‌లోఉంటే వారికి మాత్రమే పత్రాలు స్వీకరించాలని, 5 గంటలు దాటిన తర్వాత వచ్చిన అభ్యర్థులను అనుమతించకూడదని అధికారులకు సూచించారు. నామిని అభ్యర్థి వివరాలు పరిశీలించాకే స్లిప్ అందజేయాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్‌డెస్క్‌లో తెలపాలని, క్లస్టర్ చుట్టూ 144 సెక్షన్ అమలుచేస్తూ 100 మీటర్లలోపు నామినేషన్ అభ్యర్థితో మరో ఇద్దరికి మాత్రమే లోనికి అనుమతించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## డిసెంబర్ 3న సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన
### సభ ఏర్పాట్లను పరిశీలించిన సిపి



మాట్లాడుతున్న సిపి విజయ్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో వచ్చేనెల డిసెంబర్ 3వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. పట్టణ శివారులోని ఏనె వద్ద మైదానంలో భారీ బహిరంగ సభ కోసం పార్టీ శ్రేణులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభ ఏర్పాట్లను, హెలిప్యాడ్, సభ ప్రాంగణాన్ని సిపి విజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న ఏర్పాట్ల పై అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామని, ఇందుకు కావాల్సిన పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి సభకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకుంటామన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికలలో నియోజకవర్గంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక అధికారులు తిరుగుతున్నారని వివరించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి, ఏసిపి సతీష్, సిఐ కోండ్ర శ్రీనివాస్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నమూనా సర్పంచ్ ఎన్నికలు

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో శుక్రవారం నమూనా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను విద్యార్థులచే నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులుగా అక్షయ, అఖిల, భరత్, హర్షిత్‌లు పోటీ చేయగా మూడు నుండి ఐదవ తరగతి విద్యార్థులు 55 మంది పాల్గొన్నారు. పోలింగ్ అధికారులుగా మనస్విని, పావని, కావేరి, జశ్విత వ్యవహరించారు. అలాగే పాత్రికేయులుగా శ్రీజ, ప్రవళిక, పోలీస్ సిబ్బందిగా మనోజ్, సర్వేష్, నితీష్‌లు, ఎన్నికల ఏజెంట్లుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. అలాగే ఓటింగ్, కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నమూనా ఎన్నికలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, రజిత, శ్యామల, తాళ్ల నాగరాజు, గీతాంజలి, నవనీత, రాజశ్రీలు పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో 5వ తరగతి విద్యార్థి అక్షర ఒక్క ఓటు ఆధిక్యతతో గెలుపొందినట్లు తెలిపారు.



నమూనా ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

# కాదేదీ 'గుర్తు'కు అనర్హం !

*** రింగు, కత్తెర, చెత్తడబ్బా, బ్లాక్‌బోర్డు.. అన్నీ ఎన్నికల గుర్తులే * సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డు అభ్యర్థులకు 20 గుర్తుల కేటాయింపు**

టేక్మాల్, నవంబరు 27 ప్రభాతవార్త:
పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. ఎన్నికల సంఘం సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డులకు 20 ఎన్నికల గుర్తులు కేటాయించింది. సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు వేర్వేరుగా ఎన్నికల గుర్తులు కేటాయించారు. సర్పంచ్ బ్యాలట్లో, వార్డు సభ్యుల బ్యాలెట్‌లో నోటా ఉంటుంది. సర్పంచ్ బ్యాలెట్ పేపర్ పింక్ కలర్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపరు వైట్ కలర్ ఉండనుంది. సర్పంచ్ అభ్యర్థులకు రింగు (ఉంగరం), కత్తెర, బ్యాట్, ఫుట్‌బాల్, లేడీస్ పర్సు, టీవీ రిమోట్, టూత్‌పేస్ట్, స్పానర్(పానా), చెత్తడబ్బా, బ్లాక్‌బోర్డు, బెండకాయ,కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, చాయ్ జాలీ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీలైట్, పడవ, బిస్కెట్, ఫ్లూట్, చైన్, చెప్పులు, బెలూన్, స్టంప్స్ గుర్తులు కేటాయించారు.సర్పంచ్ అభ్యర్థుల గుర్తుల్లో చాయ్ జాలీవార్డు అభ్యర్థులకు గౌను, గ్యాస్‌స్టౌ, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, విజిల్(ఈల), కుండ, డిష్‌యాంటినా, గరాట(గౌర), మూకుడు, ఐస్క్రీమ్, గాజు గ్లాసు, పోస్టు డబ్బా, కవర్(ఎన్ వలోప్), హాకీ స్టిక్ బాల్,



నెక్ట, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంబం, టీ కెటిల్ కేటాయించారు.

**కొన్ని గుర్తులపై పెదవి విరుపు...**

సర్పంచ్, వార్డులకు కేటాయించిన ఎన్నికల గుర్తుల పై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇవేం గుర్తులని పెదవి విరుస్తున్నారు. అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు అక్షర క్రమంలో గుర్తులు కేటాయిస్తారు. తమకు ఏ గుర్తు వస్తుందో, గ్రామీణ ఓటర్లు దాన్ని సరిగా గుర్తిస్తారో లేదో నని మదన పడుతున్నారు. మంచం, టేబుల్, బ్లాక్బోర్డు, పలక, బిస్కట్ లాంటి వాటిల్లో కొన్నింటి పోలిక దగ్గరగా ఉంటుందంటున్నారు. స్టంప్స్, హాకీస్టిక్ నిరక్షరాస్యులకు వార్డు మెంబర్ల అభ్యర్థుల గుర్తుల్లో మూకుడు ఏం తెలుసని ప్రశ్నిస్తున్నారు. నామినేషన్ డిపాజిట్లు ఇలా సర్పంచ్ స్థానానికి పోటీచేసే అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ అయితే రూ.1000, ఇతరులలైతే రూ.2 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్య ర్థుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.250, ఇతరులకు రూ.500 డిపాజిట్ చెల్లించాలి. ఎన్నికల ఖర్చు పరిమితి దాటొద్దు పంచాయతీ ఎన్నికల్లోనూ అభ్యర్థులకు వ్యయ పరిమితి విధించారు. 5 వేల జనాభా పైబడిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.2.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.50వేలు, 5 వేల జనాభా లోపు ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.150లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.30 వేలకు మించి ఖర్చు చేయరాదు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై అధికారుల నిఘా ఉంటుంది.

## కిరాణా దుకాణంలో మద్యం బాటిళ్లు స్వాధీనం

**న్యాల్‌కల్, నవంబరు 28, ప్రభాతవార్త:** పోలీసు రాజా పరిధిలోని కాకిజనవాడ గ్రామంలోని చాకలి భోజరాజు, రమేష్ నిర్వహిస్తున్న కిరాణా కొట్టులపై హద్నూర్ పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా అమ్మకానికి ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ దోమ సుజిత్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన చాకలి భోజరాజు, రమేష్ కిరణా దుకాణంలో మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బంతో దుకాణాలను తనిఖీ చేయగా అమ్మేందుకు సిద్దంగా ఉన్న మద్యం సీసాలను లభ్యమయ్యాయి. రమేష్ దుకాణంలో 7 కింగ్ ఫిషర్ మద్యం బాటిళ్ళ, భోజరాజు దుకాణంలో 16 కెఎఫ్ స్ట్రాంగ్‌బీర్ బాటిళ్లు, 18 ఇంపీరియల్ బ్లూ 180 మిల్లీ లీటర్ల బాటిల్‌లతో పాటు 11 ఆఫీసర్స్ చాయిస్ 180 మిల్లీ లీటర్ల బాటిల్‌ను పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకుని,ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సుజిత్ దోమ వివరించరు.

## మాత్రలు వేసుకుని గర్భాన్ని తొలగించుకున్న మహిళ
**సహకరించిన ఆర్ఎంపి వైద్యుడి అరెస్ట్... కేసు నమోదు.. పోలీసుల విచారణ**
**శిశువు మృతదేహానికి పోస్టుమార్టం**

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు ముగ్గురు సంతానం ఉండగా మరోసారి గర్భం దాల్చడంతో ఆడబిడ్డ పుడుతుందనే అనుమానంతో గర్భస్రావం మాత్రలు వేసుకొని గర్భాన్ని తొలగించుకున్న సంఘటన ఇది. గజ్వేల్ సిఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ భార్గవికి భర్తతో పాటు మహాలక్ష్మి(8), అఖిల్(5), కావ్య (ఏడాదిన్నర) పాప ఉన్నారు. ఆమె భర్త ఏ పని చేయకుండా ఖాళీగా ఉండడంతో భార్గవి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు మరోసారి గర్భం రావడంతో ఆడపిల్ల పుడుతుందనే భయంతో పట్టణంలోని ఆర్ఎంపి వైద్యుడు ఇప్ప రవీందర్‌ను సంప్రదించి గర్భస్రావం అయ్యేందుకు మాత్రలను తీసుకుంది. బుధవారం రాత్రి మాత్రలను వేసుకోగా గురువారం ఉదయం అబార్షన్ కావడంతో మృత శిశువును చేతి సంచిలో పెట్టుకొని గ్రామ శివారులోని చెరువు కుంట వద్ద పడవేసేందుకు వెళ్ళగా అనుమానం వచ్చిన స్థానికులు ఆమెను నిలదీసి అడిగే సరికి జరిగిన విషయాన్ని బయటపెట్టింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తల్లితో పాటు ఆర్ఎంపి వైద్యుడు ఇప్ప రవీందర్‌ను అరెస్ట్ చేశారు. శుక్రవారం కేసు పరిశోధన ప్రారంభించి శిశువును పాతిపెట్టిన వద్దకు వెళ్ళి శిశువు మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. ఆ సమయంలో గజ్వేల్ సిఐ రవికుమార్, ఎస్ఐ ప్రమోద్, ట్రైనీ అడిషనల్ కలెక్టర్‌తో పాటు ఆర్ఐ కృష్ణ, వైద్యాధికారులు ఉన్నారు.



శిశువును పడవేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



ఆత్మకూరు సర్పంచు స్థానానికి నామినేషన్ వేస్తున్న అలివేణి

## ఊపందుకున్న పంచాయతీల నామినేషన్ల పర్వం
**సమయం ముగిసేలోపు లోపల ఉన్నవారికి టోకెన్లు జారీ చేసిన ఎన్నికల అధికారులు**

**సదాశివపేట, నవంబరు 28 (ప్రభాతవార్త):** పంచాయతీ పోరుకు శనివారం ఒక రోజే మిగిలి ఉంది. ప్రధాన పార్టీల అండదండలతో పోటీలో ఉండాలని ఆయా పార్టీల అధినాయకత్వం ఆశీస్సుల కోసం అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అందరూ ముఖ్యమైనవారే కావడంతో ఎవరి అభ్యర్థిత్వాన్ని బలపరచాలో తెలియని అయోమయ పరిస్థితిలో పార్టీల అధినాయకత్వం గందరగోళంలో ఉంది. ముఖ్యంగా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల విషయంలో అభ్యర్థి గుణగణాలను బట్టి అందరితో కలుపుగోలుగా ఉండడాన్ని బట్టి వారు చేసే పనులను బట్టి సర్పంచ్ గా ఎన్నుకుంటారు చాలా వరకు పార్టీలకతీతంగానే అభ్యర్థులను బట్టి సర్పంచులు కానీ వార్డు మెంబర్లను కానీ ఎన్నుకుంటారు.రెండవ రోజు నామినేషన్ల విషయానికి వస్తే మొదటి రోజు కంటే నామినేషన్ల పర్వం జోరుగా సాగింది సమయం ముగిసిన తర్వాత లోపల ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి రాత్రి వరకు నామినేషన్లను స్వీకరించారు కంబాలపల్లి లో సర్పంచ్ పదవికి రెండు నామినేషన్లు దాఖలు కాగా వెల్టూర్లో ఒకటి, ముబారక్పూర్ (ఏ) లో నాలుగు సర్పంచ్, మూడు వార్డ్ మెంబర్లకు, ముబారక్ పూర్ (బి )లో ఒక సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలయ్యాయి. మద్దికుంట క్లస్టర్లో సూరారం నుండి సర్పంచ్ కు రెండు వార్డ్ మెంబర్లకు 15 నామినేషన్లు రాగా మద్దికుంట నుండి సర్పంచ్ ఒకటి వార్డు మెంబర్లకు నాలుగు నామినేషన్లు వచ్చాయి. వెంకటాపూర్ నుండి ఒకటి సర్పంచ్ కు 7 వార్డు మెంబర్లకు నిజాంపూర్ నుండి 12 వార్డు మెంబర్లకు ఏంకేపల్లి నుండి సర్పంచ్ కు 1 వార్డు మెంబర్లకు ఐదు నామినేషన్లు వచ్చాయని ఎన్నికల అధికారి తెలిపారు. పెద్దాపూర్ క్లస్టర్ లో పెద్దాపూర్ నుండి నాలుగు సర్పంచ్ కు 16 వార్డు మెంబర్లకు నిజాంపూర్ నుండి సర్పంచ్ కు మూడు వార్డు మెంబర్లు ఒకటి నంది కంది నుండి మూడు సర్పంచ్ కు 9 వార్డు మెంబర్లకు గొల్లగూడెం నుండి సర్పంచ్ కు రెండు వార్డు మెంబర్లకు ఏడు నామినేషన్లు వేశారని రిటర్నింగ్ అధికారి తెలిపారు ఆత్మకూరు క్లస్టర్లో రాత్రి 8 గంటల వరకు కూడా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది టోకెన్లు జరిచేసిన ప్రకారం అక్కడ క్లస్టర్ పరిధిలో సర్పంచ్కు 5 వార్డు మెంబర్లకు 22 నామినేషన్లు అలాగే ఆరూర్ క్లస్టర్ పరిధిలో జారీచేసిన టోకెన్లను బట్టి సర్పంచ్ కు 6 వార్డు మెంబర్లకు 25 నామినేషన్లు రాగలవని తెలిపారు.

## నేడు నీటి సరఫరాలో అంతరాయం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 28, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో నిర్మించిన వాటర్ ట్యాంకుకు పైపులైన్ కనెక్షన్ ఇవ్వడానికి పనులు జరుగుతున్నందన 23,24,25,41,42 వార్డులకు ఈనెల 29న నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ తెలిపారు. పైపులైన్ కనెక్షన్ పనులు పూర్తి కాగానే తిరిగి 30 నుంచి నీటి సరఫరా యధావిధిగా జరుగుతుందన్నారు. ఆయా వార్డు ప్రజలు సహకరించాలన్నారు. తాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలన్నారు.



సర్పంచ్ స్థానానికి దరఖాస్తు చేస్తున్న ఆర్యన్ మాధవి సంతోష్‌కుమార్

## 16 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు

**పెద్దశంకరంపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దశంకరంపేట మండలంలో శుక్రవారం సాయంత్రం వరకు ఆయా గ్రామాల సర్పంచ్ స్థానాలకు 16 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో షాకీర్అలీ తెలిపారు. కొత్తపేట జమ్మలనాయక్‌తండ, కట్టెల వెంకటాపూర్ చిల్లపల్లి, రామోజీపల్లి, గ్రామాలకు ఒకటి చొప్పున..బూరుగుపల్లి, మల్కాపూర్, కొత్తపేటగ్రామాలకు ఇద్దరు చొప్పున.. పెద్దశంకరంపేట పంచాయతీకి నలుగురు అభ్యర్థులు సర్పంచ్ స్థానాలకు దరఖాస్తులు చేసుకున్నట్లు వివరించారు. రేపు సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో

**పెద్దశంకరంపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం మెదక్ ఆర్‌డిఓ రమాదేవి పరిశీలించారు.. ఎన్నికల అధికారులకు నామినేషన్ల స్వీకరణ పట్ల పలు సూచనలు సలహాలు చేశారు. ఈనెల 29 సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్అలీ, తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీఓ క్రాంతికుమార్, ఆర్ఐ రమేష్ ఎన్నికల అధికారులు ఉన్నారు.

## రెండవ రోజు ముగిసిన నామినేషన్ల పర్వం
### నేటితో ముగియనున్న నామినేషన్లు

**గుమ్మడిదల నవంబరు 28 ప్రభాతవార్త :** మండలంలో 8 గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకుగాను రెండవ రోజు శుక్రవారం దాఖలైన నామినేషన్‌లు గ్రామాలవారీగా అనంతారం గ్రామానికి సర్పంచ్‌గా రెండు, 8 వార్డ్ మెంబర్‌లు కానుకుంట గ్రామానికి మూడు వార్డ్ నెంబర్లు మూడు కొత్తపల్లి, సర్పంచ్ అభ్యర్థి ఒకటి మంబాపూర్ మూడు సర్పంచ్‌గా వార్డ్ మెంబర్‌గా 5, నాగిరెడ్డిగూడెం సర్పంచ్‌గా రెండు వార్డ్ నెంబర్ 1, నల్లవల్లి సర్పంచ్ రెండు వార్డ్ మెంబర్ రెండు, రామ్ రెడ్డి బావి సర్పంచ్ మూడు వార్డ్ నెంబర్ 2, వీరారెడ్డిపల్లి సర్పంచి 1 వార్డ్ మెంబర్ ఒకటి, దాఖలైనట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్స్‌కు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ నేటి(శనివారం) సాయంత్రం 5 గంటలతో ముగుస్తున్నందున సర్పంచ్, వార్డుమెంబెర్స్‌కి పోటీ చేసే అభ్యర్థులు సాయంత్రం 5 గంటలలోపు నామినేషన్ సమర్పించాలని, 5 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులకు అనుమతించమని, విషయం గమనించి సకాలములో నామినేషన్ సమర్పించాలని ఆమె కోరారు.

## రెండోరోజు కొనసాగిన నామినేషన్లు

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రెండో రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గజ్వేల్ మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలకుగానూ 59మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేయగా 47 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లను దాఖలు చేసినట్లు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

**కొండాపూర్‌లో...**



కొండాపూర్ సర్పంచ్‌కు నామినేషన్ దాఖలు చేస్తున్న నరసింహారెడ్డి

**కొండాపూర్, నవంబరు 28(ప్రభాతవార్త):** మండలంలో రెండో రోజు పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. శుక్రవారం తొగర్పల్లి పంచాయతీ కార్యాలయంలో కొండాపూర్ సర్పంచ్ స్థానానికి మన్కు అలవేణి నరసింహారెడ్డి పెద్దఎత్తున తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. మునిదేవునిపల్లి పంచాయతీ కార్యాలయంలో గుంతపల్లి సర్పంచ్ స్థానానికి పడమటి అనంత్‌రెడ్డి నామినేషన్ వేశారు. హరిదాస్పూర్ పంచాయతీ స్థానానికి నేనావత్ రాణాప్రతాప్ తో పాటు వార్డుమెంబర్లు తేర్పోల్ పంచాయితీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, నవంబరు 29(ప్రభాతవార్త):** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు శుక్రవారం నామినేషన్లు జోరందుకున్నాయి. మర్కుక్ మండలంలో 16 గ్రామపంచాయతీలకు గానూ శుక్రవారం 36 సర్పంచ్, 90 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు మండల అభివృద్ధి అధికారి విక్రమ్ తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల గడువు ఉండడంతో మరిన్ని దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఎర్రవల్లి క్లస్టర్‌లో నామినేషన్‌ను స్వీకరిస్తున్న అధికారులు

# కెసిఆర్ చరిత్రాత్మక దీక్షకు 16 యేళ్లు

## నేడు సిద్దిపేటలో దీక్షా దివస్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఉద్యమానికి పురుడు పోసినగడ్డ సిద్దిపేట.. ఉద్యమానికి చరిత్ర ఉన్న ఈ గడ్డపై ఒక గొప్ప చారిత్రాత్మక దీక్షకు పునాది అయింది. 2009 నవంబరు 29న చేపట్టిన దీక్ష దివస్ నేటితో 16 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజు కెసిఆర్ దీక్ష..ఆ స్ఫూర్తితో 16 యేండ్ల దీక్షా దివస్‌ను జిల్లా కేంద్రంలో ఈనెల 29న ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజుగా నవంబరు 29 దీక్షాదివస్‌గా చేస్తున్నారు. తెలంగాణ సాధన కోసం కెసిఆర్ సిద్దిపేటలో 2009 నవంబరు 29న దీక్ష చేపట్టడానికి కరీంనగర్ నుంచి బయలుదేరి వస్తుండగా అలుగునూర్‌వద్ద అరెస్టు చేసిన విషయం తెలిసిందే!. దీంతో సిద్దిపేటలో హరీష్‌రావు,పద్మాదేవేందర్‌రెడ్డి, స్వర్గీయ రామలింగారెడ్డి ఇతర నాయకులు దీక్షలో కూర్చున్నారు. అనాడు దీక్షస్థలిని పోలీసులు చుట్టుముట్టి హరీష్‌రావుతో పాటు నాయకులను అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు. హరీష్‌రావు ఆధ్వర్యంలో రంగధాంపల్లిలో దీక్షా ఏర్పాట్లు చేసి వారం పాటు అక్కడే అహోరాత్రులు కార్యకర్తలతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ఈనెల 29న దీక్షా



దీక్షలో కూర్చున్న హరీష్‌రావు(ఫైల్‌ఫోటో)

దివస్ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పించి కోటిలింగాల దేవాలయం సమీపంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి వందన సమర్పణ చేయనున్నారు. అలాగే ముస్తాబాద్ చౌరస్తాలోని స్వర్గీయ ఆచార్య జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు నివాళులర్పిస్తారు. హైదారాబాద్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో దీక్షా పైలాన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి, రంగదాంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించనున్నారు. ఆయా కార్యక్రమాలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, డాక్టర్ యాదవరెడ్డిలు, పార్టీ నాయకులు హాజరవుతారు.

## బిసిలకు సామాజికంగా ,రాజకీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం

**టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్**



టీడీపీలో చేరుతున్న మైనారిటీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్, బక్కని నర్సింహులు, సాయిబాబా తదితరులు

**ముషీరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పించి, చైతన్య పరిచిన పార్టీ తెలుగుదేశమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో నాంపల్లి నియోజకవర్గంకు చెందిన మైనారిటీ నాయకులు మతిన్ ఆధ్వర్యంలో మీర్ అహ్మద్ అలీ తన 35 మంది అనుచరులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంకు అరవింద్‌కుమార్‌గౌడ్‌తో పాటు బక్కని నర్సింహులు హాజరై మైనారిటీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీలకు, మైనారిటీలకు స్వర్ణయుగమని, అప్పుడే మైనారిటీ సంక్షేమంకు పెద్దపీట వేసి, మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారం ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు 173.57 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. బక్కని నర్సింహులు మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రధానమంత్రి జనవికాస్ పథకంకు 26.13 కోట్లు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ స్కీం కు 8.86 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, అజ్మీరా రాజునాయక్, నియోజకవర్గ నాయకులు కిరణ్, భానుప్రకాష్, సి.విఠల్, వీరబాబు, వెంకటేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా డిస్కం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

**తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ 1535 యూనియన్ నేతలు**

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖ దక్షిణ డిస్కం ఉద్యోగుల పదోన్నతులు, పోస్టింగ్ విషయాల్లో యాజమాన్యం నిజాయితీగా, పారదర్శకంగా వ్యవహరించి, అర్హులకే న్యాయం చేసిందని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ 1535 హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎంప్లాయీస్ యూనియన్ 1535 కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షులు కే.ప్రమోద్, ప్రధాన కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి కోఠి, ఎన్.సాయికుమార్, ఉపాధ్యక్షులు సురేష్‌రాజు, వసంత లక్ష్మి, స్వాతి తదితరులు ప్రసంగించారు. 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పోస్టింగ్, పదోన్నతుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన డిస్కం యాజమాన్యానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగాల పదోననతుల్లో అనరకమాలు, డబ్బులు భాగోతం జరిగిందంటూ ప్రత్యర్థి యూనియన్‌లు చేస్తున్న విష ప్రచారంలో నిజంలేదని, వారు చేసే అరోపణలన్నీ అవాస్తవాలని కొట్టివేశారు. ఫారూఖీ ముషారఫ్ సారథ్యంలో సంస్థ పాలనాపరంగా అద్భుతంగా పనిచేస్తోందని, 24 గంటలూ నాణ్యమైన కరంట్ అందించటంలో ఉన్నతాధికారుల పనితీరు బాగుందని, ఉద్యోగులకు భద్రతకు సంబంధించి పరికరాలు, సామగ్రిలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

## విద్యాభ్యున్నతికి ఆర్థిక సహకారం

**-ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు విజయ్‌కుమార్ గుప్తా**

**కుత్బుల్లాపూర్, నవంబరు 28 ప్రభాతవార్త**

విద్యాభ్యున్నతికి ఆర్థిక సహకారం ఎంతో దోహదపడుతుందని చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్‌కుమార్ గుప్తా అన్నారు. జై వాసవి గాయత్రి ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ అధినేత టి.వి. శివకుమార్ రాజ్‌గుప్తా ఆధ్వర్యంలో చింతల్ నివాసి సుబ్రమణ్యం కుటుంబానికి రు.లు.40,000లు నిరుపేద తొమ్మిది, ఇంటర్ చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్పతనాన్ని కొనియాడతారని అయితే అన్నదానం కన్నా విద్యాదానం మరింత మేలుచేకూర్చి జీవితాలను నిలపెడుతుందన్నారు. గాయత్రి ఇండస్ట్రీస్ నిర్వాహకులు శివకుమార్‌రాజ్ గుప్తా మాట్లాడుతూ గాయత్రి ఇండస్ట్రీస్ నాయకత్వంలో గుళ్ళ, బళ్లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ, సహకారాలు అందిస్తుంటామని తెలిపారు. నిరుపేదలైన సుబ్రమణ్యం పిల్లలు ఆర్థిక సహకంలేక ఇబ్బందులకు గురతువున్నారని తెలుసుకుని తాను వారికి చేదోడుగా నిలిచేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమసంస్థ ఆధ్వర్యంలో ప్రతియేడూ నిరుపేద సంక్షేమానికి తోచిన విధంగా ధన, వస్తు రూపాలలో నిరుఎపేదల సంక్షేమం కోసం ముందువరసలో వుంటామన్నారు. కార్యక్రమంలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ ప్రధానకార్యదర్శి మహంకాళ ప్రభురాజ్ గుప్తా, కోశాధికారి ఇల్లెందుల కృష్ణకుమార్ గుప్తా, శ్రీరాం నగర్ వడగూరి రాజుగుప్తా, ఇడుకుల కృష్ణమూర్తి గుప్తా, చంద శ్రీనివాస్‌గుప్తా గోపారకు అంజయ్యగుప్తా, మురికి సిద్దిరాములు గుప్తా, సి.హెచ్. శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

## వంద శాతం అక్షరాస్యతతో అగ్రరాజ్యంగా ఎదగాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వేముల రామకృష్ణ**



విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ

**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** వంద శాతం అక్షరాస్యతతో భారతదేశ అగ్ర రాజ్యాంగ నిలవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లపు శివ, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు వేముల భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నుద్దేశించి ప్రకాశ్‌గౌడ్, వేముల రామకృష్ణలు మాట్లాడుతూ 'విద్య ద్వారానే ఈ సమాజం యొక్క రూపురేఖలు మార్చగలం ప్రతి విద్యార్థి ఉన్నత విద్య చదువుకోవాలి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం మరో 119 గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి, విద్యకు పెద్దపీట వేయాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లారి మల్లేష్, విద్యార్థులు సంఘం నాయకులు బత్తుల లక్ష్మీకాంతయ్య, దండుగుల మైసయ్య, బండారు శంకర్ ,జెరుపటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, హీరో మంజునాథ్, జెరిపటి మధు, దండుగుల శేఖర్, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, గోగుల రమేష్, లక్ష్మీనారాయణ, మల్లె కృష్ణ, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద అనీల్‌కుమార్‌యాదవ్, విజయారెడ్డి, శ్రీశైలం యాదవ్



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్.



పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాగరాజు



బాచుపల్లి సాయి నగర్‌లో జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



రాజీవ్ గాంధీ నగర్లో జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు



మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి యువమంచ్ అధ్యక్షులు గురుచరణ్ పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం



మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గాంధీనగర్ బీజేపీ అధ్యక్షుడు నవీన్ కుమార్



మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళులు అర్పించిన చిన్నారెడ్డి, దివ్య సిబ్బంది.



గాంధీనగర్ లో జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్



మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎల్లకాడి సూర్యం,తదితరులు



మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా టిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విహెచ్, చిత్రంలో డా. జంపాల రాజేష్



అంబర్‌పేట్ అలీకేఫ్ చౌరస్తా వద్ద జ్యోతిబాపుపూలేకు నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ విజయలక్ష్మీ తదితరులు



చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిసి పొలిటికల్ ఫ్రంట్ నేతలు అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

# బహుజనుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే

## పేదలకు నష్టం కలిగిస్తే అంగీకరించేది లేదు : ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట నవంబరు 28,ప్రభాతవార్త**

పేద ప్రజలకు నష్టం కలిగించే విధంగా చర్యలు చేపడతామంటే అంగీకరించేది లేదని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం బేగంపేట డివిజన్ లోని పాటిగడ్డలో వివిధ శాఖ అధికారులతో కల్సి ఆయన పర్యటించారు. నూతనంగా ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం తమ ఇండ్లను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని, ఈ సందర్భంగా పాటిగడ్డకు చెందిన పలువురు ఎమ్మెల్యేకు తెలిపారు. 70,80సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్నామని ఉన్న పళంగా ఖాళీ చేయాలంటే తాము ఎక్కడికి పోవాలని ఎమ్మెల్యే అధికారుల ఎదుట వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఫ్లై ఓవర్ నిర్మాణ నమూనాను అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ది పనులకు తాను వ్యతిరేకం కాదని, పేద ప్రజలకు నష్టం కలిగించే పనులను అంగీకరించబోనని అధికారులకు తేల్చి చెప్పారు. ప్రస్తుతం అధికారులు ప్రతి పాదించిన మార్గంలో హెరిటేజ్ భవనాలు కూడా ఉన్నాయని వాటిని కూడా పరిగణన లోకి తీసుకోవాల్సి ఉందన్నారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే తాను వారి పక్షాన నిలబడి పోరాడుతానన్నారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను సందర్శించి దెబ్బతిన్న ఫ్లోరింగ్‌ను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఫంక్షన్‌లకు వచ్చే వృద్దులు మెట్ల మీదుగా వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే లిఫ్ట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, డీసీ దాకు నాయక్, ఈఈ సుబ్రమణ్యం, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణి, వాటర్‌వర్క్స్ జీఎం వినోద్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, నాయకులు శ్రీహరి, శేఖర్ ముదిరాజ్, ఆరీఫ్, అక్బర్, కిషోర్ కుమార్, అతిక్ తదితరులు ఉన్నారు.



పాటిగడ్డలో నూతనంగా ఫ్లై ఓవర్ నిర్మాణం పై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే తలసాని.

## సంధ్య థియేటర్ వద్ద పివైఎల్ సంఘం కార్యకర్తల సంతకాల సేకరణ

**చిక్కడపల్లి నవంబర్ 28 (ప్రభాతవార్త ) :** రాష్ట్రంలో సినిమా థియేటర్లలో దోపిడి పెరిగిపోయిందని, దీనిని నియంత్రించాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్య థియోటర్ లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బి. ఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్ మాట్లాడుతూ.. ప్రేక్షకులనుసినిమా థియేటర్ల యాజమాన్యాలు దోపిడి చేస్తున్నాయన్నారు. కొత్త సినిమా విడుదల రోజున బెనిఫిట్ షో లు వేస్తూ ఒక్క టికెట్‌ను వేయి నుండి మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొంత మంది చేతుల్లోనే ఎక్కువ థియేటర్లు ఉండడంతో గుత్తాధిపత్యం చెలాయిస్తున్నరని అన్నారు. బెనిఫిట్ షోలు రద్దు అని అసెబ్లీ సాక్షిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి, తర్వాత చేతులెత్తేశారని అన్నారు. ఆహ్లాదం కోసం, అభిమాన హీరో సినిమా కోసం సినిమా థియేటర్లకి వస్తె, దానిని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయని అన్నారు. థియేటర్లకి వెళ్తే తినుబండారాలు వందల్లో వసూల్ చేస్తున్నారని, బయట నుండి మాత్రం లోపలికి స్నాక్స్ తీసుకెళ్ళనివ్వకుండా వాళ్లే అధిక ధరలకు అమ్ముతున్నారని, దీనిని అధికారులు ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి, కానీ దానిని కూడా వదల కుండా వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై అధికారులు, ప్రభుత్వం స్పందించాలి, లేని యెడల యూత్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి కుంబోజి కిరణ్, ఉపాధ్యక్షులు బంగారి శ్రీనివాస్, నాయకులు అంజి, లింగంపల్లి రాజు, రాంబాబు, నాగయ్య, రాము, అనిల్, తదితరులు పాల్గొన్నారు. థియేటర్ ముందు ఓ బోర్డు పెట్టి సంతకాలు సేకరించగా థియేటర్ సిబ్బంది వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో టికెట్, స్నాక్స్, పార్కింగ్ టికెట్ ధరలు తగ్గించాలంటూ పీవైఎల్ కార్యకర్తలు డిమాండ్ చేశారు.




శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్య థియోటర్ లో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) సంతకాల సేకరణ

## పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీలో వర్క్‌షాప్ ప్రారంభం

**అత్తాపూర్ నవంబర్ 28,ప్రభాతవార్త :** తొలి ఎడిషన్ అద్భుతమైన విజయాన్ని సాధించిన స్ఫూర్తితో, రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ పాన్ రీసెర్చ్ ఫౌండేషన్, ప్రతిష్ఠాత్మకమైన సెరెబ్రోవాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్ శుక్రవారం రాజేంద్రనగర్ లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో ప్రారంభమైంది. మైక్రోవాస్క్యులర్ ఎండోవాస్క్యులర్ స్కిల్ ట్రైనింగ్ ఆన్ లైవ్ యానిమల్స్ అండ్ మాడ్యూల్స్ అనే అంశంపై జరుగుతున్న ఈ రెండు రోజుల కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 60 మందికి పైగా న్యూరోసర్జన్ ఫెలోలు, రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్యాట్రన్లుగా ప్రముఖ న్యూరోసర్జన్, నిమ్స్ మాజీ డైరెక్టర్ డా.ఐ. దినకర్ , రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్‌చాన్సలర్ ప్రొ.జ్ఞాన ప్రకాశ్ ,గౌరవ అతిథులుగా సీనియర్ న్యూరోసర్జన్స్ డా. కెవిఆర్ శాస్త్రీ ,డా.బి.సి.ఎం. ప్రసాద్, ప్రత్యేక అతిథులుగా డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డా.ఎం. ఉదయ కుమార్, ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డా.బి.స్వాతి, లు పాల్గొని ప్రసంగించారు. అడ్వాన్స్‌డ్ హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న న్యూరోసర్జన్లు, ఫెలోలు, రెసిడెంట్లు ఒకచోట చేరి తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే సమగ్ర అనుభవాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా , కోర్స్ డైరెక్టర్ క్లినికల్ డైరెక్టర్, డా. సయ్యద్ అమీర్ బాషా పస్పాలా , టీ.వి. రామకృష్ణమూర్తిలు మాట్లాడుతూ... ఈ వర్క్‌షాప్ రెండో ఎడిషన్ ముఖ్య ఉద్దేశ్యం శస్త్రచికిత్సా ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, అలాగే బహుళ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా పాల్గొనే వారిలో న్యూరోవాస్క్యులర్ నైపుణ్యాలు మరింత బలోపేతం అవుతాయని, అదే సమయంలో టీమ్ వర్క్ మరియు వృత్తిపరమైన అభివృద్ధిలో గణనీయమైన ఎదుగుదలకు ఈ శిక్షణ తోడ్పడుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ వర్క్‌షాప్ కేవలం శిక్షణ మాత్రమే కాదు, న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్స యొక్క భవిష్యత్తును మెరుగుపరచడానికి చేస్తున్న ఒక పెట్టుబడి," అని అన్నారు. ఈ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించేందుకు మాకు విశేషంగా సహకరించిన కళాశాల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ అడ్వైజరీ సభ్యులు, సివిఎస్ఐ కార్యవర్గ సభ్యులు, ఫ్యాకల్టీ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# కెబిఆర్ వద్ద పార్కింగ్ కష్టాలకు తెర

## నేటి నుంచి అందుబాటులో ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్

**హైదరాబాద్, నవంబర్ 28,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద పార్కింగ్ కష్టాలకు ఇక నుంచి శాశ్వతంగా తెర పడనుంది. నిత్యం రద్దీగా ఉండే ఈప్రాంతంలో పార్కింగ్ తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రత్యేకించి ఉదయం, సాయంత్రం పూట పార్క్‌లో వాకింగ్‌కు వచ్చేవారు తీవ్రంగా సమస్యను ఎదుర్కొంటున్నారు. మరోవైపు రోడ్డుకు ఒకవైపున వరుసగా వాహనాలు పార్క్ చేయడంతో వాహనాల రాకపోకలపై ప్రభావం పడుతున్నది. దీంతో ఆ కష్టాలను తొలగించడంపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మల్టీ లెవల్ స్మార్ట్ కార్ పార్కింగ్ పచ్చజెండా ఊపింది. ఇక్కడ 405 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నవ నిర్మాణ్ అసోసియేట్స్ మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను నిర్మించింది. ఇందులో 72 ఈక్వివలెంట్ కార్ స్పేసెస్ ఉంటాయి. మొత్తం పార్కింగ్ విస్తీర్ణంలో 20 శాతాన్ని ద్విచక్ర వాహనాల కోసం కేటాయిస్తారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ ఇక్కడ పార్క్ చేసుకోవచ్చు. స్మార్ట్ కార్డ్‌ల ద్వారా పార్కింగ్ టికెట్‌లు జారీ చేస్తారు. ముందగానే పార్కింగ్ బుక్ చేసుకునేందుకు, నావిగేషన్, ఇతర సర్వీసుల కోసం ఒక మొబైల్ యాప్‌ను కూడా తీసుకురానున్నారు. పార్కింగ్ సజావుగా సాగేందుకు డిజిటల్ సర్వీసుల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. ఇప్పటికే పూరైన మల్టీ లెవెల్ స్మార్ట్ పార్కింగ్ ఇటీవలే ట్రయల్ రన్ కూడా విజయవంతంగా పూర్తి చేసుకుంది



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్నోవేషన్‌కి కొత్తదారి

**సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ కార్యక్రమం**



సోహం అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

**హైదరాబాద్, నవంబర్ 28,ప్రభాతవార్త:** విద్యార్థుల్లోసృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, టెక్నాలజీ అవగాహనపెంపొందించాలనే లక్ష్యంతో సోహం అకాడమీ హ్యూమన్ ఎక్సలెన్స్ నిర్వహిస్తున్న కార్యక్రమం రాష్ట్రంలోని కాకుండా దేశవ్యాపంగా ప్రభుత్వ పాఠశాలల్లోవిశేష ప్రభావం చూపుతుంది. 2021లో 27 పాఠశాలలతో ప్రారంభమైన ఈకార్యక్రమం ఇప్పుడు 507 పాఠశాలలకు చేరుకుంది. ఇందులో 476 పాఠశాలలు తెలంగాణకు చెందినవి ఉండగా ప్రోగ్రామ్ ప్రస్తుతం కర్నాటక, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలకు విస్తరించింది. ఈసందర్భంగా సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ ఫౌండర్ సహదేవ్ కొమరగిరి మాట్లాడుతూ తెలంగాణని దేశంలోనే రోబోటిక్ ఎడ్యూకేషన్ స్టేట్‌గా మార్చడం, ప్రతి గ్రామంలో యంగ్ ఇన్నోవేటర్‌ను తయారుచేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**:వి.ఎస్.బోస్ డిమాండ్**




కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న వి.ఎస్.బోస్. చిత్రంలో నర్సింహ్మా, బాల్‌రాజ్, యూసఫ్

**సైఫాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మభ్యపెట్టి అసత్య ప్రచారాలు చేసి 4 లేబర్ కోడ్‌లను అమలులోకి తెచ్చిందని ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ అధ్యక్షతన జరిగిన ఎఐటియుసి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. 3వ సారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ కార్మిక చట్టాలను ఏకగ్రీవంగా మార్చడం తీవ్రమైన అన్యాయమని ధ్వజమెత్తారు. కేంద్రం తక్షణమే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసి, పాత 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర నేతలు ఎస్.బాల్‌రాజ్, ఎం.నర్సింహ్మా, పల్లా దేవేందర్‌రెడ్డి, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో అక్రమాలకు తావులేకుండా చూడాలి

**-ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ వీవీ రావు**

**హైదరాబాద్, నవంబర్ 28,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ వీవీ రావు కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ప్రభుత్వాల సాధికారితా వేదిక కన్వీనర్ బండారు రామ్మోహన్ రావుతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత స్థానిక ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంలో వేలం పాటలు, బలవంతపు ప్రలోభాల ఏకగ్రీవాలు జరిగే అవకాశం ఉందని, ఫలితంగా ఎన్నికల్లో పారదర్శకత లోపిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్లో నోటాను సైతం అభ్యర్థిగా పరిగణించాలని, ఆ గుర్తు తప్పని సరిగా పెట్టాలని, దానిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వేలం పాటలు, ప్రలోభాల ఏకగ్రీవాలను ఎన్నికల కమిషన్ రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు.

### గాలి పటం వివాదం..యువకుడిపై కత్తితో దాడి

**సైదాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** గాలిపటం ఒక ఇంటిపై పడడంతో తలెత్తిన వివాదం కత్తి పోటుకు దారి తీసింది. ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు సిఐ నాగరాజు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. ఈదిబజార్‌లో మహ్మద్ జియా(17) తన అమ్మమ్మ ఇంటి వద్ద గాలి పటం ఎగుర వేస్తుండగా అది వెళ్లి జైద్ అలీఖాన్ ఇంటిపై పడింది. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాదోపవాదం జరిగింది. ఈ క్రమంలో జైద్ అలీ ఖాన్ ఇంట్లోకి వెళ్లి కత్తి తీసుకుని వచ్చి జియా ఛాతిపై పొడిచాడు. గాయపడిన జియా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ముషీరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి (55) మృతదేహాన్ని దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌పై గుర్తించారు. ఎస్ఐ కే.ఎస్.రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం బండమైసమ్మ నగర్ చౌరస్తా దగ్గర ఎలక్రిక్ సబ్‌స్టేషన్ పక్కన ఫుట్‌పాత్‌పై ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది, పడిఉండటం పోలీసులు గమనించారు. ఆ వ్యక్తి గురించి పరిసర ప్రాంతాలలో విచారించగా, ఆ వ్యక్తి పేరు, ఊరు తెలియకపోవటంతో, ఆ ప్రాంతంలోనే భిక్షాటనచేస్తూ ఫుట్‌పాత్‌పై నివసిస్తూ ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతుడు నల్ల ఫ్యాంటు, తెలుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని గాంధీ హాస్పటల్‌కు తరలించి, మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఆ వ్యక్తికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.



మహేష్‌కుమార్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న సంతోష్

## జనగామ డిసిసి డాక్టర్ సెల్ చైర్మన్‌గా సంతోష్

**చేర్యాల, నవంబరు 28, ప్రభాతవార్త :** జనగామజిల్లా డిసిసి డాక్టర్ సెల్(మెడికల్,హెల్త్‌వింగ్) చైర్మన్‌గా చేర్యాల పట్టణానికి చెందిన డాక్టర్ ఎడెల్లి సంతోష్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ఉత్తర్వులు జారిచేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్య క్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ నుంచి నియామకపత్రాన్ని అందుకు న్నారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవకా శం కల్పించినందుకు మహేష్‌కుమార్‌గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు : ఎవో

**వర్గల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** రైతులు వరి పంట కోసిన తర్వాత కొయ్యలను కాల్చవద్దని, దీని వల్ల చాలా నష్టం జరుగుతుందని వర్గల్ మండల వ్యవసాయాధికారి శేషశయన రైతులకు సూచించారు. శుక్రవారం పంట పొలాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. వరి కొయ్యలను కాల్చ డం వల్ల భూమి సారం కోల్పోతుందని, ముఖ్యమైన పోషకాలు నత్రజని, భాస్వరం, పోటాషియం 25 శాతం తగ్గిపోతుందని వివరించారు. వాయు కాలుష్యం పెరిగి, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, మీథేన్ వంటి వాయువులు విడుదల అయ్యి గ్లోబల్ వార్మింగ్‌కు కారణం అవుతుంద న్నారు. వరి కొయ్యలను భూమిలో కలియదున్నడం ద్వారా తర్వాత యాసంగిలో వేసే యెరువులు 30 నుండి 40 శాతం వేయడం తగ్గించ వచ్చని, దీంతోపాటు ఆర్గానిక్ కార్బన్ శాతం పెరుగుతుందని తెలిపారు. సాగు ఖర్చు తగ్గించి భూసారం రక్షించుకోవచ్చని అన్నారు. పొలంలో నీరుపెట్టి 50 కిలోల ఎస్‌ఎస్‌పి మరియు 25 కిలోల యూరియాతో కలియ దున్ని వారం తర్వాత రోటోవాటర్ వేసుకోవడం ద్వారా సూక్ష్మజీవులు పెరిగి, గడ్డి కుల్లి, పొలంలో పోషకాలు పెరుగుతాయన్నారు.

## పంట నాణ్యతే రైతుకు లాభం

### -జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి

**మర్కుక్, నవంబరు 28 (ప్రభాతవార్త):** రైతు శ్రమ వృధా కాకుండా, మార్కెట్‌లో మెరుగైన ధర పొందాలంటే రైతు పండించిన పంట నాణ్యత అత్యంత కీలకమని జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని ఎర్రవల్లి, వరదరాజ్‌పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసా రాన్ని పెంచే కీలక సూక్ష్మజీవులు పూర్తిగా నశించిపోతాయని, దీని వల్ల భూమి భూమి ఉపరితలం క్రమంగా తగ్గిపోతుందని ఆమె వివరించారు. కొయ్యలను కాల్చడం వల్ల కార్బన్ ఉద్గారాలు పెరిగి వాతావరణంలో కాలుష్యం మరింత పెరుగుతుందని తెలిపారు. పొలాల్లో మిగిలిన వరి అవశేషాలను విడిచిపెట్టకుండా రెండు మూడు రోజులు నానబెట్టి సింగల్ సూపర్ ఫాస్పేట్ చల్లి కలియదున్నితే అవి సహజ పచ్చిరొట్టె ఎరువుగా మారుతాయని పేర్కొన్నారు. ఇది భూమి సారవంతతను పెంచి ఖర్చులను తగ్గించడమే కాకుండా పంట దిగుబడిని మెరుగుపరుస్తుందని తెలిపారు. వరి అవశేషాల నాటుడు (స్టబుల్ మేనేజ్మెంట్) పద్దతి రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని సూచించారు. వరి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఆమెతో పాటు మండల వ్యవసాయాధికారి బోయినపల్లి రాము, వ్యవసాయ విస్తరణాధికారి విష్ణు, రైతులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలె వర్ధంతి

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి పూలేచేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నీరుడి స్వామి, మైస రాములు, బాకి స్వామి, అట్కూరి రాములు, మైసూర్ స్వామి, గిల్క చందు, బెజ్జంకి ప్రవీణ్‌కుమార్, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనివాస్, దాసరి ఏగొండస్వామి, బ్యాగరి వేణు, కనకప్రసాద్, సింగాటం చంద్రం, బాలేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



విద్యుత్‌సోలార్ ప్లాంటు ఏర్పాటుకు స్థలపరిశీలన చేస్తున్న అధికారులు

**నర్సాపూర్, నవంబరు 28 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీఆదిలక్ష్మీనారా యణస్వామి ఆలయ భూముల్లో విద్యుత్‌సోలార్ ప్లాంటు ఏర్పాటుకు అధికా రులు శుక్రవారం స్థలపరిశీలన చేశారు. స్థల పరిశీలనకు సోలార్ ప్లాంట్ డిఎం రవీందర్, నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఏడిఈ రమణారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో సారా శ్రీనివాస్, సర్వేయర్ అభిలాష్, ఏపిఎం సంగమేష్‌తో కలిసి శ్రీఆదిలక్ష్మీనారాయణ స్వామి ఆలయభూములను పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులు ఈ ఆలయభూములన్నీ తిరిగి అనువైనస్థలాన్ని పరిశీలించారు. సర్వేయర్‌తో ఈ భూములన్నీ కొలతలుచేసి సోలార్ ప్లాంట్ కు అవసరమయ్యే స్థలాన్ని గుర్తించారు. సోలార్‌ప్లాంట్ ఏర్పాటుకావడంతో నర్సాపూర్ పట్టణం తోపాటు నియోజకవర్గానికి సైతం సోలార్‌విద్యుత్‌ను అందించడం జరుగు తుందని అధికారులు తెలిపారు.

## టిపిసిసి చీఫ్‌ను కలిసిన జిల్లా అధ్యక్షులు

**నర్సాపూర్, నవంబరు 28 ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుతో కలిసి మెదక్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా తన నియామకానికి సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఇతరనాయకులకు ఆంజనే యులుగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం జిల్లా అభివృద్ధి, స్థానిక ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమసత్తా చాటి భారీమెజారిటీతో కాంగ్రెస్ అభ్య ర్థుల విజయం కోసం కృషిచేయాలని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు తెలిపారు.



మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన ఆంజనేయులుగౌడ్, హన్మంతరావు

### అనురాగ్ యూనివర్సిటీలో

# ఘనంగా ఇంటర్నేషనల్ టెక్నాలజీ సమ్మిట్ 2025

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 28, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ టెక్నాలజీ సమ్మిట్ 2025 శుక్రవారం జరిగింది. కన్‌స్ట్రక్షన్ కెమికల్స్ అండ్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్‌పై జరుగుతున్న అంతర్జాతీయ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్ చైర్మన్ ప్రొఫెసర్ రమణ నాయక్ పాల్గొని మాట్లాడుతూ నిర్మాణాల్లో ఉన్నత నాణ్యత మరియు దీర్ఘాయుష్షు సాధనలో కన్‌స్ట్రక్షన్ కెమికల్స్ వినియోగం కీలకమని అన్నారు. ఆధునిక నిర్మాణ సాంకే తికాల అవసరాన్ని వివరించారు. ఈ సమ్మిట్‌ను సివిల్ ఇంజినీరింగ్ విభాగం, రెహబ్ టెక్నాలజీస్ సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మార్కెటింగ్ హెడ్ శ్రీ రాజీవ్ సింగ్, ప్రొఫెసర్ కళాశాల డీన్ వి. విజయ్‌కుమార్, ఎం. ముత్తారెడ్డి, ప్రోగ్రామ్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ పల్లవి బద్రీ, రెహబ్ టెక్నాలజీస్ సీఈవో డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌సి.రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనురాగ్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ టెక్నాలజీ సమ్మిట్ 2025ను జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేస్తున్న కళాశాల డీన్ విజయ్‌కుమార్ తదితరులు.

### 2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులను

# టెట్ నుంచి మినహాయించాలి

### టీఎస్‌యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్పటీఎస్ యు టి ఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్)

**షాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** 2010 సంవత్సరం కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ షాబాద్ మండల మహాసభలు శుక్రవారం శేఖర్ గౌడ్ అధ్యక్షతన షాబాద్ మండల పరిధిలోని స్థానిక పాఠశాలలో నిర్వహిం చారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప మాట్లాడుతూ.. ఎన్ సి టి ఈ నోటిఫికేషన్ 23 ఆగస్టు 2010, కంటే ముందు అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా యింపు ఇవ్వాలని అన్నారు. విద్య హక్కు ఆర్ టి ఈ2009 సెక్షన్ 23ను, ఎన్ సి టి ఈ మార్గ దర్శకాలను సవరించాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, 30 సంవత్సరాలకు పైబడి సర్వీస్ చేసిన ఉపాధ్యాయులను రెండు సంవత్సరాల్లో టెట్ పాస్ కావాలని, లేని పక్షంలో ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పడంతో ఉపాధ్యాయులు ఆందోళన గురవుతున్నారని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సూచించినట్లు అధి కారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పెండింగ్ లో ఉన్న డిఏలు విడుదల చేస్తామని, అట్లాగే పిఆర్సి ని అమలు చేస్తామని, సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తమ అవసరాలకు దాచిన డబ్బును కూడా ఇవ్వకుండా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను, పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులను వేదనకు గురి చేయడం సహించరానిదన్నారు. పెండింగ్ బిల్లుని వెంటనే విడుదల చేయాలని, అలాగే హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని తెలిపారు. కేజీబీవీలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, వారు చేసిన సమ్మె కాల జీతం వెంటనే విడుదల చేయాలని కోరారు. గురుకుల పాఠ శాల అన్నింటికీ ఒకే సమయపాలన అమలు చేయాలని, అన్ని పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అనంతరం షాబాద్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలోఎన్నికైన నూతన మండల కమిటీఅధ్యక్షుడుగా పి. శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి యస్.నరసింహులు, ఉపాధ్యక్షులు ఎం సురేష్, మహిళా ఉపాధ్యక్షులు షహనాజ్, కోశాధికారి యం.డి. నయ్యర్, కార్యదర్శులు సుగుణ, స్వప్న, నర్సింహులు, బి. హేమ సుందర్, సంతోష్ కుమార్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బి. అశోక్ కుమార్, వివో టి టి కన్వీనర్ పి. నరేష్, ఆడిట్ కన్వీనర్ కృపాకర్,క్రీడ కన్వీనర్ రాజేశ్వరమ్మ,సాంస్కృతిక కన్వీనర్ సి ఎచ్. నర్సింహులు, పత్రిక కన్వీనర్ యమ్. జంగారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప

## "మా వీరేంద్రుడు".. మహానుభావుడు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఒక సంవత్సరం గడిచింది.. కానీ మీరు దూరమైనట్లు అనిపించలేదు. మీ మాటలు, మీ చిరునవ్వు ఇవన్నీ మనలోనే జీవిస్తున్నాయి. ఈ మొదటి వర్ధంతి సందర్భంగా మీ ఆత్మకు శాంతి కలగాలి." అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని కెఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన కీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి మొదటి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎమ్మెల్యే విశ్వ కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, గిరిజన నేత రఘునాయక్, మహిళా నేత రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి దంపతులు, శ్రీధర్ రెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ."ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన వారు లేకున్నా, వారి జ్ఞాపకాల వెలుగు మాత్రం ఇంకా అందరికీ దారి చూపిస్తూ ఉం టుందని. ఈ రోజు మీకు గౌరవంగా తలవంచి నివాళి అర్పి స్తున్నాం." అంటూ ఈమెయిల్ శంకర్ ఆయన సేవ లను కీర్తించారు. ఈ సందర్భంగా కీర్తి శేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి కుమారుడు తాండ్ర శ్రావణ్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలను కలిసి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించి వారి ఆత్మ శాంతించాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రవీందర్ రెడ్డి మాణిక్యం నవీన్ కిట్టు ముబారక్ అలీఖాన్ మహేందర్, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మనపాటి ప్రదీప్ కుమార్ తదితరులు వర్ధంతి నివాళులు అర్పించారు.

## బడుగు బలహీన వర్గాల ఆదర్శప్రాయుడు పూలె

### -- బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్

### -- ఘనంగా జ్యోతీరావ్ పూలె వర్ధంతి వేడుకలు

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతీరావ్ పూలే అని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతీరావ్ పూలే వర్ధంతిని పురష్కరించుకొని తాండూరులో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతీరావుపూలే చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అనిచివేతకు గురైతున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. ఆయన స్ఫూర్తిని గుర్తించుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. యావత్ బిసీ సమాజం ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా నాయకులు గద్దం వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ బస్వరాజ్, బిసి యువ నాయకులు దుబాయ్ వెంకటేష్, పరమేష్, నాయి రాజు, మోచి రాజు, శ్రీనివాస్, చిన్న ఆనంద్, పింటూ, బాల్‌రాజ్, మహేష్, వినయ్, ఆనంద్ తదితరులు పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

## పూలె ఆశయ సాధనకు కృషి చేద్దాం

### బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్

**కుల్కచర్ల,నవంబరు 28 ప్రభాతవార్తః** భారత ప్రథమ సామజికతత్వవేత, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధ నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,గౌడ సంఘం మండల అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమ సమజ స్థాపనకు, బడుగు, బలహీన వర్గాలకు విద్యాను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, రాజు, డాక్టర్ జానకి రాం చౌహన్,మహిపాల్, జివిఎస్ శ్రీనివాస్ నాయక్, ఆంజిలయ్య, అంబర్ సింగ్, చిన్నయ్య సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకల్లో నాయకులు

## పాంబండ రామలింగేశ్వరస్వామి దేవాలయ హుండీ లెక్కింపు

**కుల్కచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త:** పాంబండ రామలింగేశర స్వామి ఆలయ హుండీని శుక్రవారం ఆలయ చైర్మన్ కొట్ల మహిపాల్ రెడ్డి, ఆలయ ఈఓ బాలనర్సయ్య ఆధ్వర్యంలో లెక్కించారు. హుండిలో రూ. 1,71,536 ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు శర్మ, దశరథం, కమిటి సభ్యులు సాంబశివ, సేవ సమితి సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో అరబిందో విద్యార్థుల ప్రతిభ

**ఆమనగల్లు, నవంబరు 28, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన అరబిందో పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి పోటీలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోటీలకు హాజరై తమ సత్తా చాటారు. గతవా రంలో జరిగిన మండల స్థాయి పోటీల్లో ప్రథమ సాధించి శుక్రవారం జిల్లా స్థాయి చెకుముకి పోటీలో పాల్గొన్నారు. అరబిందో విద్యార్థులు హాజరయ్యారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో ఇంగ్లీష్ మీడియం నుంచి అరబిందో ఉన్నత పాఠశాల విద్యార్థులు చరణ్, వంశీశివ, రాకేష్ లను గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యము, ఉపాధ్యాయ బృందం గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల కరస్పాండెంట్ సుధీర్ రెడ్డి, ప్రిన్సిపల్ నాగమణి, ఉపాధ్యాయ బృందం భాస్కర్, నరేష్, నజీర్, సునీత పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అన్నప్రాసన వేడుక

**మొయినాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** మొయినాబాద్ మున్సిపాలిటీలోని హిమాయత్ నగర్ 2వ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం సామూహికంగా అన్నప్రాసన వేడుకలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పిల్లల తల్లులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శ్రీలక్ష్మి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు అన్న ప్రాసన తరువాత నాణ్యమైన అత్యధికంగా పోష్టికవిలువలు కలిగిన ఆహారాన్ని అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరి పాఠశాల టీచర్ లక్ష్మి, మాణెమ్మ, రోస్ మేరి, ఆశలు, లక్ష్మి శివరాణి, అంగన్‌వాడి టీచర్‌లు కవిత, ఆయా, రజిని, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో జ్యోతిరావు పూలె వర్ధంతి

**మేడ్చల్, నవంబరు 28 ప్రభాతవార్తః** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌పరిధి లక్ష్మీనగర్‌లోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. మహా త్మా చేసిన సేవలు, పోరాటాలను గుర్తుచేసు కున్నారు. బిజెపి జిల్లా మాజీ అధ్య క్షుడు విక్రంరెడ్డి, మున్సి పల్ మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లి ఖార్జున్ ముది రాజ్, మాజీ సర్పంచ్ బేరిఈశ్వర్, నాయకులూ సంజీవ గౌడ్,కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బాలచారి, యాదగిరి, కిషన్ పాల్గొన్నారు.

### షాబాద్‌లో...

**షాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** దేశ తొలి సామాజిక తత్వవేత్తగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని షాబాద్ మండల బీసీ నాయకులు అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం షాబాద్ మండల కేంద్రం లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. కుల విభేదాలు, లింగ వివక్ష, అణచివేతలపై నిరంతరంగా పోరాడుతూ, దళిత, బడుగు, బలహీన వర్గాలకు విద్యా హక్కులు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేశాడన్నారు. అప్పుడు ఆయన చేసిన కృషి నేటి తరాలకు బాట వేసిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిసి నాయకులు రాపోలు నర్సింలు, మాజీ జెడ్పిటిసి జడల రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచులు రవీందర్, రమేష్ యాదవ్, చెందిప జంగయ్య, నాయకులు గడ్డం చంద్రయ్య, రమేష్, ప్రభాకర్, అశోక్, బాల య్య, పెంటయ్య, మల్లేష్, వెంకట య్య, రామస్వామి పాల్గొన్నారు.

### బిసిసేన ఆధ్వర్యంలో...

**షాద్‌నగర్, నవంబరు 28, ప్రభాతవార్త :** అక్షర కాంతిని నిరుపేదలకు చేరువచేసి దాని విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. బీసీ జనసేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతుల కారణంగానే అణగారిన వర్గాలు అక్షరాల వైపు కదిలారని, ప్రభుత్వం కూడా ఈ చైతన్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను స్థాపించిందని పేర్కొన్నారు. ఆయన బీసీలకు ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధ్యక్షులు జక్కుల జలజ, స్రవంతి రాజ్, అరుణ గౌడ్, రాములు, జూపల్లి చంద్రశేఖర్, చందూలాల్ జమాల్పూర్, భాగ్యలక్ష్మి, గద్దమీది రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలుశిక్ష

### -10 మందికి రూ.లక్ష జరిమానా

గజ్వేల్ టౌన్, నవంబరు 28 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 12 మందిని శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, 10 మందికి రూ.లక్ష జరిమానా విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. జైలు శిక్ష పడిన వారిలో ప్రజ్ఞాపూర్‌కు చెందిన నాగపురి సుధాకర్, దుర్గి అశోక్‌కుమార్‌లు ఉన్నారని తెలిపారు.

**వాహనదారులకు కౌన్సిలింగ్**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి శుక్రవారం గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిఐ మురళి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.10వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే

## ఉపేక్షించేది లేదు : ఎస్ఐ సౌజన్య

**బెజ్జంకి, నవంబరు 28, ప్రభాతవార్త :** మండలంలోని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరూ అనుమతి లేకుండా రూ.50 వేలకు పైగా నగదను కలిగి ప్రయాణం చేయరాదని చెప్పారు. అలాగే లిక్కర్, ఆయుధా లను వెంట పెట్టుకోరాదని తెలిపారు. రివాల్వర్ వంటి స్వీయ రక్షణ ఆయు ధాలను కలిగి ఉంటే పోలీసుస్టేషన్‌లో డిపాజిట్ చేయాలన్నారు. ర్యాలీ వంటి కార్యక్రమాలకు పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలన్నారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు : ఎడిఎ పద్మ

**చిన్నకోడూరు, నవంబరు 28,ప్రభాతవార్త :** వరి కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలిదున్నాలని ఎడిఎ పద్మ రైతులకు సూచించారు.మండల పరిధిలోని విఠలాపూర్‌లో శుక్రవారం పర్యటించి వరి కొయ్యలను కాల్చవద్దని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చుతుండటంతో ఎన్ని ఎరువులు చల్లినా పంట దిగుబడి తగ్గితుందన్నారు. రైతులు వరి కొయ్యకాలు కాల్చడం వలన భూసారం తగ్గి భూమి నిస్సారమవడంతో పాటు భూమిలో మిత్రపురుగులు నశించిపోతాయన్నారు. పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. వరి కోసిన తర్వాత వరి కొయ్యలు మురగటానికి ఎస్‌ఎస్‌పి సింగ్ సూపర్ పాస్పెట్ వేస్తే తద్వారా అవశేషాలు మురిగిపోతయన్నారు. సేంద్రీయ కర్బనం అంతంత భూమిలో పశువులు, గొర్రెలు, కోళ్ల ఎరువును భూమిలో చల్లి కలియదున్నితే పచ్చిరొట్ట ఎరువులతో భూమిలో సేంద్రీయ కర్బనం ఏర్పడుతుందన్నారు. రైతులు ఎక్కువ శాతం సేంద్రీయ ఎరువులు వినియోగించడం లేదన్నారు. కలుపు మొక్కలు, పత్తికట్టె, వరి కొయకాళ్ల భూమిలో కలియదున్నాలన్నారు. రొటోవేటర్ దున్నితే పంట అవశేషాలు భూమిలో కలిసిపోయి పెద్దగా రసాయన ఎరువుల అవసరం లేకుండా పండించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయంత్‌కుమార్, ఎఈవో శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి అభినందనలు తెలిపిన మాజీ సర్పంచి నాగేశ్

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షులుగా నియమితులైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్,మరి కొందరు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అభినం దనలు తెలియజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ నుంచి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ నివాసంకు తూంకుంటలోని 7వవార్డుకు చెందిన పలువురు నాయకులు, యువకులతో కలిసి వెళ్లి డిసిసి అధ్యక్షులుగా నియమితులైనందుకు ఆ యన శుభాభినందనలు తెలియజేశారు. తూం కుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జై పాల్‌రెడ్డి, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ యాదవ్‌తో పాటు 7 వవార్డులోని ద్వారకాపూరి కాలనీ, బాలాజీ కాలనీ వారు పలువురు పలు వురు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియ జేశారు. దీనిలో ద్వారకాపూరి కాలనీ ప్రసెడెంట్ యాదవరెడ్డి, జనరల్ సెక్రటరీ మహే శ్‌గౌడ్, ట్రెజరర్ ఆనంద్, శ్రీనివాస్, బాలాజీ కాలనీ ప్రసిడెంట్ ప్రవీణ్, గాలిరెడ్డి, సదాన్న, విక్రమ్ రెడ్డి, మన్నె మల్లేశ్, జి.మహేశ్‌యాదవ్, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో డిసిడబ్ల్యు పనులు, తీగల కొంద చెట్లకొమ్మల తొలగింపు కారణంగా శనివారం పలుచోట్ల కరెంట్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 చందు పట్లగూడ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్‌లో ఉద యం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట లవరకు, 11 కెవి బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కెవి ఎన్ఎఫ్‌సినగర్ ఫీడర్ పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో మధ్యాహ్నం 3:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## మేడ్చల్‌లో జ్యోతిరావు పూలెకు ఘన నివాళి

### మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు శైలజ హరినాథ్

**మేడ్చల్, నవంబరు 28 ప్రభాతవార్తః** మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణ చెక్‌పోస్ట్ వద్ద ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పార్టీలకు అతీతంగా పలువురు నాయ కులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు శైలజ హరినాథ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యు న్నతి, మహిళా విద్యాభివృద్ధి, సమాజంలో సమాన హక్కుల సాధన కోసం మహాత్మా ఫూలే చేసిన పోరాటం యుగయుగాల పాటు గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. విద్య లేనిదే సమాజ ప్రగతి అసంభవమని ఫూలే స్పష్టంగా గ్రహించి, విద్యను సమాన అవకాశాల పునాది చేశారని ఆమె అన్నారు. 19వ శతాబ్దంలోనే కుల వివక్షత, మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం ఫూలే ప్రారంభించిన ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రేరణగా మారిందని శైలజ హరినాథ్ గుర్తుచేశారుఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్, ఆయా పార్టీల నాయకులు జాకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ వంజరి, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, రాకేష్ వంజరి, శ్రీధర్, మురళీ గౌడ్, శివకుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### గౌడవెల్లిలో......

**మేడ్చల్, నవంబరు 28 ప్రభాతవార్తః** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి గౌడవెల్లి గ్రామంలోని వార్డు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు గోపాల్, వినోద్ గౌడ్, మురళి గౌడ్, సంధ్య సురేష్ ముదిరాజ్, శారద శంకర్ యాదవ్, హరి శంకర్, రాజు గౌడ్, ప్రమోద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శూద్రులకు అక్షర జ్ఞానం నేర్పిన మహా గురువు

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** శూద్రులకు అక్షర జ్ఞానం నేర్పిన మహా గురువు జ్యోతిబా పూలే అని మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, భారతదేశంలో రాచరిక వ్యవస్థ ను మరిచిపోయే విధంగా ప్రజాస్వామ్యానికి పునాదులు వేసే దిశగా ఆయన ఆలోచన విధానంతో ఎన్నో సంస్కరణలు ఈ దేశానికి అందించినటువంటి గొప్ప వ్యక్తి పూలే అన్నారు. దేశంలోని శూద్రులు, బడుగు బలహీన, వర్గాలు అక్షరం నేర్చుకోవడానికి అవకాశం దొరికింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు బొంపల్లి వెంకటేష్, బొంపల్లి గ్రామ అధ్యక్షులు మల్లేష్, టి.శ్రీనివాస్, కొనగల నర్సింలు, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాధుర ఆలయానికి భక్తుల పాదయాత్ర

**చౌటకూరు, నవంబరు 28, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన చౌటకూరునుంచి భక్తులు హత్నూర మండలపరిధిలోని మాధుర గ్రామశివారులో కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న శ్రీదత్తాత్రేయ స్వామివారిని దర్శించుకునేందుకు 2వందలమంది భక్తులు పాదయాత్రగా బయలెక్కారు. దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకుని భక్తులు స్వామివారిని స్మరిస్తూ పాదయాతగా పయనమయ్యారు. పాదయాత్రను ఎంపిపి మాజీ అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్కల రాంరెడ్డి, గాండ్ల శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, కృష్ణ, కొల్కూరి మొగులయ్య, అశోక్, హరిశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది' విద్యార్థులకు అల్పాహారం

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి**

**రామచంద్రాపురం, నవంబరు 28, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో విద్యను అందుకుంటూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకుని సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం(స్నాక్స్) అందించేందుకు విద్యాశాఖ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతివిద్యార్థికి ప్రత్యేకతరగతులకు వెళ్లేముందు విద్యార్థులకు అల్పాహారం ప్రభుత్వఖర్చులతో అందించాలన్నారు. గతేడాది మాదిరిగా ఈసారి సైతం 10వతరగతి విద్యార్థులకు డిసెంబరు మాసం నుంచి ప్రతి విద్యార్థికి అల్పాహారం అందించాలని అంజిరెడ్డి డిమాండ్ చేశారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి స్థలాన్నిపరిశీలించిన కార్పొరేటర్


సిసి రోడ్డు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 28, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో ఇటీవల వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులతో గుంతలమయమైన రోడ్డు స్థానంలో నిధులు మంజూరుచేసి త్వరలోనే రోడ్డునిర్మాణం పనులకు శ్రీకారం చుడతామని కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీలోని పాత ఇళ్లకు ఇబ్బందులు ఎదురుకాకుండా రోడ్డు నిర్మాణానికి సిద్ధంగా ఉండాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ దివ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, కాంగ్రెస్ నాయకులు పీటర్, నవీన్‌గౌడ్, కిరణ్‌గౌడ్, చిగురు శ్రీను, స్రామాట్, సిఎం మల్లేష్, కృష్ణ, గారెల శ్రీశైలం, కాసాల వీరేశం, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## పల్లెపల్లెన గులాబి జెండా

**కొండపాక, నవంబరు 28, ప్రభాతవార్త:**
కొండపాక మండలపరిధిలోని ఖమ్మంపల్లి, సిర్సనగండ్ల, గిరాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం పల్లెపల్లెన గులాబిజెండా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ ముఖ్యకార్యకర్తలు అయా గ్రామాల నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కోసం ముందుకెళ్లాల్సిన విధానాన్ని, ప్రభుత్వంచేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో అనంతుల నరేందర్, దొమల ఎల్లం, నూనె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖో-ఖో క్రీడల సంబరానికి సిద్ధమైన పటాన్‌చెరు

**-ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ**

**పటాన్‌చెరు, నవంబరు 27, ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయి క్రీడలకు పటాన్‌చెరు పట్టణం మరోసారి వేదికగా నిలవనుంది. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా నేటి నుండి 30వ తేదీ వరకు మూడురోజుల పాటు 44వ తెలంగాణ అండర్ 14 ఖో-ఖో బాల-బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్-2025 పోటీలు జరగనున్నాయి. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సౌజన్యంతో ఖో-ఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈమేరకు గురువారం ఉదయం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మైత్రి మైదానంలో క్రీడల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. 33జిల్లాల నుండి తరలివచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతిసదుపాయంతోపాటు అల్పాహారం, భోజనం సదుపాయాలను సొంతనిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఏడాది పొడువునా వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ పోటీలకు పటాన్‌చెరు మైత్రి మైదానాన్ని వేదికగా నిలుపుతున్నామని తెలిపారు. ఖో-ఖో క్రీడకు మరింతప్రాచుర్యం అందించేలా రాష్ట్రస్థాయి పోటీలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖో-ఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరికిషన్, కార్యదర్శి శ్రీకాంత్, పటాన్‌చెరు సిఐ వినాయకరెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా అయ్యప్ప మహాపడిపూజ

**అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**

**పటాన్‌చెరు, నవంబరు 28, ప్రభాతవార్త:**
స్వామియే శరణమయ్యప్ప.. హరిహర వాసనే... శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్పస్వాముల శరణుఘోషతో పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, దేవతామూర్తుల ఉత్సవవిగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్పస్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహానికి క్షీరాభిషేకం, నెయ్యితో అభిషేకం నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టభద్రుల శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు ప్రభాకర్‌రెడ్డి, శాసనమండలి మాజీ ప్రోటెంచైర్మన్ భూపాల్ రెడ్డి, గూడెం కుటుంబసభ్యులు, వివిధపార్టీల రాష్ట్రనాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్పస్వాములు, వేలసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వీహబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు


వీహబ్ సందర్శనలో గీతం విద్యార్థులు దృశ్యం

**పటాన్‌చెరు, నవంబరు 28, ప్రభాతవార్త:**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీహబ్‌ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మనదేశంలో మొట్టమొదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యుబేటర్ అయిన వీహబ్‌ను పారిశ్రామిక సందర్శనలో భాగంగా, విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించి, పలు విలువైన విషయాలను ఆకలింపు చేసుకున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), మహిళా సాధికారత విభాగం సంయుక్త సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థాపకుల క్లబ్ (ఈక్లబ్), మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో ఈనెల 24న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. విద్యార్థి ప్రతినిధి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్ లు పార్థసారథి, వినీత్ కుమార్ నాయకత్వం వహించారు.

# ప్రజలచేత ప్రశంసలు అందుకుంటున్న జిల్లా కలెక్టర్


పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**కొండపాక, నవంబరు 28, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా కె.హైమావతి ఉద్యోగ బాధ్యతలుచేపట్టి దాదాపు 6నెలలు గడుస్తున్నాయి. ఆమె జిల్లాలోని ప్రజలప్రశంసలు అందుకుంటున్నారు. ఆమె కలెక్టర్‌గా వచ్చినప్పటి నుండి జిల్లా నలుమూలల రాత్రి,పగలు అనే తేడాలేకుండా తిరుగుతూ ఆకస్మిక పర్యటనలతో అన్నిశాఖల పనితీరును పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలలు, రెవిన్యూ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు (పిహెచ్‌సి) ఎప్పుడుపడితే అప్పుడు సందర్శిస్తూ వాటి పనితీరు తోపాటు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గత 6నెలల కాలంలో ఆమె పర్యటనల ఫలితంగా వసతిగృహాల్లో విద్యార్థులకు పోషకాహారంతోకూడిన నాణ్యమైన భోజనం అందుతుందని, పిహెచ్‌సిల్లో పేదలకు మెరుగైనవైద్యం అందుతుందని, పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికంటే ముందే పాఠశాలలకు చేరుకొని సక్రమంగా పాఠాలు బోధిస్తున్నారని, రెవెన్యూ కార్యాలయాల్లో పని వేగంపెరిగి అందరికీ సేవలు త్వరగా అందుతున్నాయని ప్రజలు ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ముఖ్యంగా ఆమె ఎప్పుడు ఎక్కడ ఏసమయానికి ఏకార్యాలయానికి తనిఖీకి వెళ్తుందో తెలియని పరిస్థితులు నెలకొనడంతో ప్రతిక్షణం ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉంటున్నారు. ఈమధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగులు వారివారి విధులను గతంలో లాగా కాకుండా సక్రమంగా నిర్వహిస్తున్నారు. గతంలో హాస్టళ్లలో విద్యార్థులకు ఎక్కువశాతం పురుగుల అన్నం, నీళ్లచారే దిక్కయ్యేది. ఇక పోషకాహారం మాట దేవుడెరుగు, కలెక్టర్ పర్యటనలతో ఇక హాస్టళ్ల పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా మారిపోయి నాణ్యమైన శుచి, శుభ్రతతో కూడిన రుచికరమైన భోజనం అందుతుంది. పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయుల యూనియన్ లీడర్లు, రాజకీయ నాయకుల అండదండలున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు వారికి తీరిన సమయానికి చుట్టపు చూపుగా వచ్చిపోయేవారు. కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తూ ఆకస్మికంగా తనిఖీలు చేస్తుండడంతో పాటు రాజకీయనాయకుల పైరవీలకు లొంగకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయపడుతూ సక్రమంగా వారు విధులకు హాజరవుతున్నారు. గత 6నెలల నుండి అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు కలెక్టర్ ఆకస్మిక తనిఖీల భయంతో సరైన సమయానికి హాజరవుతూ విధులు నిర్వహిస్తుండడంతో కలెక్టర్‌పట్ల ప్రజల్లో ఒక మంచిభావన ఏర్పడింది. అధికారులు అంటే కలెక్టర్ హైమావతిలా ఉండాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. అతితక్కువకాలంలోనే మంచి అధికారిణిగా ప్రశంసలు అందుకోవడంతో జిల్లా ప్రజలు కూడా గర్వకారణంగా భావిస్తున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:**
నియోజకవర్గ పరిధిలోని కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు కండువాలుకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు అడివయ్య, ప్రవీన్, డైరెక్టర్ సాయిలు, బిఆర్ఎస్ నాయకులు తల్లారి రవికుమార్, ఆనందం, సురేష్, గోపాల్, మల్లేశం, అశోక్, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోకి 3.64లక్షల చేపపిల్లల విడుదల


చెరువులో చేపపిల్లలను వదులుతున్న అధికారులు

**చౌటకూరు, నవంబరు 28, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరుతోపాటు మండలపరిధిలోని ఆయాగ్రామాల్లోని చెరువుల్లో శుక్రవారం అధికారులు 3.64లక్షల చేపపిల్లలను వదిలారు. మండలకేంద్రమైన చౌటకూరులోని నాయినిచెరువు, సుల్తాన్‌పూర్, పోసానిపల్లి పెద్దచెరువుల్లో 60వేలు, ఉప్పరిగూడెంలోని కోమటిచెరువులో 70వేలు, కోర్పోలులోని మల్కచెరువులో 40వేలు, పటేల్‌చెరువులో 74వేల చేపపిల్లలను వదిలినట్లు మత్స్యసహకారసంఘం జిల్లా డైరెక్టర్ నాగరాజు పేర్కొన్నారు. చెరువులో వదిలిన చేపపిల్లలు పెరిగి పెద్దయ్యాక మత్స్యకారులు మార్కెట్‌లో చేపలను విక్రయించుకోవచ్చని సూచించారు. వచ్చే వేసవికాలంలో చెరువులో నీటినిల్వలు తగ్గకుండా మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె శంకర్, ఎంపిఓ సువర్ణ, మత్స్యకారసంఘం అధ్యక్షులు గారెల నర్సింలు, పోచయ్య, బాలయ్య, నారాయణ, పవన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త:**
రామాయంపేట 132/33 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ట్రీ కటింగ్, కరెంట్‌తీగల మార్పులు, పట్టణప్రజలకు నాణ్యమైనవిద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ విద్యుత్తుశాఖ ఏడిఈ ఆదయ్య తెలిపారు. రామాయంపేట పట్టణంలో ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తుసరఫరా చేసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు తదితర పనులు చేపట్టనున్న రామాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలో రామాయంపేట డబుల్ బెడ్‌రూమ్, కాట్రియాల, లక్ష్మాపూర్, ఝాన్సీలింగాపూర్, నిజాంపేట మండలంలోని బచ్చురాజుపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం (ఈనెల 29న) ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం రెండుగంటలవరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈవిషయంలో ప్రజలు, రైతులు, విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఏడిఈ ఆదయ్య, ఏఈలు తిరుపతిరెడ్డి, గణేష్‌లు కోరారు.

## క్లస్టర్ కార్యాలయంలోనే నామినేషన్‌లు దాఖలు



హుగ్గెల్లిలోని రైతు వేదిక దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:**
త్వరలో జరుగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్‌లను క్లస్టర్ కార్యాలయంలోనే దాఖలు చేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీలకు రెండవ విడత డిసెంబరు 3వతేదీ నుంచి నామినేషన్‌లను దాఖలు చేసుకోవచ్చన్నారు. నామినేషన్‌లను హోతి(బి) క్లస్టర్‌లో హోతి(బి), గోవింద్‌పూర్, మొదలైతాండ, ఖాసీంపూర్ పంచాయతీలు, సత్వార్ క్లస్టర్‌లో చిరాగ్‌పల్లి, సత్వార్, బూచినెల్లి పంచాయతీలు, కొత్తూర్(బి) క్లస్టర్‌లో బూర్దిపాడ్, డిడిగి, కొత్తూర్(బి) పంచాయతీలు, హుగ్గెల్లి క్లస్టర్‌లో అల్గోల్, హుగ్గెల్లి, హెగ్డెల్లితండా, రాయిపల్లి(డి) పంచాయతీలు, శేఖాపూర్ క్లస్టర్‌లో మల్చెల్మ, మల్చెల్మతండా, శేఖాపూర్ పంచాయతీలు, ఆనెగుంట క్లస్టర్‌లో ఆనెగుంట, అర్జున్‌నాయక్‌తండా, లచ్చునాయక్‌తండా, శేఖాపూర్‌తండా పంచాయతీలో పోటీచేసే వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్‌లను దాఖలు చేసుకోవాలన్నారు.

**క్లస్టర్‌ల ఏర్పాటుతో పట్టణంలో కానరాని ఎన్నికల సందడి...**
మండలపరిధిలోని ఆయాగ్రామాల్లో పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్లస్టర్ కార్యాలయాల్లోనే అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేసుకోవాల్సి ఉండటంతో జహీరాబాద్ పట్టణంలో ఎన్నికల సందడి కానరావడంలేదు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు తమ నామినేషన్‌లను జహీరాబాద్ పట్టణంలోని కార్యాలయంలో వేసేవారు. ఆయాగ్రామాల నుంచి అభ్యర్థులు తమ మద్దతుదారులతో నామినేషన్ వేసేందుకు వచ్చిన సందర్భంలో పట్టణంలో నాయకుల కోలాహలం ఉండేది. ఆయా అభ్యర్థులు తమనామినేషన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్లస్టర్ కార్యాలయంలో వేసుకోవాల్సి ఉండటంతో పట్టణంలో ఎన్నికలసందడి కనుమరుగయిందని చెప్పవచ్చు.

## జిల్లాస్థాయి చెకుముకి పోటీలలో మంజీరా విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులకు ఎంపిక పత్రాలు అందిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణానికి చెందిన మంజీరావిద్యాలయం విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకిపోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. శుక్రవారం నర్సాపూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకిపోటీలలో పాల్గొని, రాష్ట్రస్థాయికి ఎంపికకావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 10వతరగతి విద్యార్థి ఎమ్.మహతి, 9వతరగతి విద్యార్థి ఎస్.అఖిల, 8వతరగతి విద్యార్థి వి.శివకుమార్‌లు పోటీలలో పాల్గొన్నారన్నారు. ఈవిద్యార్థులు కరీంనగర్‌లో డిసెంబర్ 12-14 మధ్యలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికకావడంపట్ల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

# వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే


ఉత్సవ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబరు 28, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ఉత్సవకమిటీ ఏర్పాటు చేయడంపట్ల పార్టీ శ్రేణులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులు, దేవాలయ ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. దేవాలయ ఉత్సవకమిటీలో వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేవాలయ చరిత్రల్లో గొల్ల కురుమలకు అత్యధిక ప్రాతినిధ్యం కల్పించిన తొలి కమిటీ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు 90శాతం పదవులు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వార్థం కోసం కుల రాజకీయాలతో గుడి ప్రతిష్ఠను దెబ్బతీసే నీచమైన ఆలోచనలు మానుకోవాలన్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయల్లో ఒకటైన శైవక్షేత్రం మల్లికార్జునస్వామి దేవాలయన్నారు. దేవాలయానికి రాష్ట్రం నుంచే కాకుండా ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, చత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. ఆలయం దినదినం అభివృద్ధి చెందుతూ నేడు రీజనల్ జాయింట్ కమిషనర్ క్యాడర్ కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగిందన్నారు. డిసెంబరు 14న జరిగే స్వామివారి కళ్యాణంతో స్వామివారి జాతర ప్రారంభమై ఉగాదివరకు అత్యంత వైభవంగా సాగుతుందన్నారు. 14మంది సభ్యులతో కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి ప్రతిపాదించగా దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి కొండా సురేఖ వెంటనే ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసారన్నారు. ఆలయకమిటీని ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి, మంత్రి ప్రభాకర్, భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీశ్రేణులు బనక శివరాజ్‌యాదవ్, నల్లనాగుల మల్లేశం, చెంచారపు బుచ్చిరెడ్డి, లింగాల నర్సిరెడ్డి, లక్ష్మీనారాయణ, మేడ శ్రీనివాస్, వంగల మల్లారెడ్డి, యాదగిరి, వంగాల కళ్యాణి, భాగ్యలక్ష్మీ, కనకరాజు, ఎల్లయ్యయాదవ్, సార్ల లింగం, ఏర్పుల రాజు, మహేష్, కిరణ్, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయహుండీ లెక్కింపు


హుండీ లెక్కింపు దృశ్యం

**గుమ్మడిదల, నవంబరు 28, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో వీరన్నగూడెం వార్డులో కొలువైఉన్న భద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయపర్యేక్షకులు సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది డివిజనల్ ఇన్స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వహణ అధికారి శశిధర్‌గుప్తా, పాలకమండలి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పాల్గొనగా హుండీలెక్కింపుకార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈసొమ్ము రూ. 18,59,931=00, అన్నదానంహుండీ ఆదాయం, రూ.80,238=00 వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఉప్పునూతల అశోక్‌గౌడ్, పూజారి కృష్ణ, పొన్నబోయిన రాజు, మండల శ్రీనివాస్‌గౌడ్, మద్దటి వీరస్వామియాదవ్, యాదగిరిగౌడ్, గ్రామపెద్దలు కుమార్‌గౌడ్, లక్ష్మీనారాయణ, శివకేశవ, స్వచ్ఛందసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలేకు ఘననివాళులు...


జ్యోతిబాపూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామాయంపేట, నవంబరు 28, ప్రభాతవార్త:**
మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన పోచమ్మల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో రామాయంపేటలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి**

**గుమ్మడిదల, నవంబరు 28, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలకేంద్రంలోని సిజిఆర్‌ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి బిఆర్ఎస్‌పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, రాష్ట్రనాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశంగౌడ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కట్టుబడి పనిచేయాలని, ప్రజల్లో మంచిసేవలు అందించగల, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ శక్తిని మరింత బలోపేతం చేసేవిధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, గణేష్ అప్ప, గోపాల్, కొండల్‌రెడ్డి, మొగులయ్య, తుపాకుల రాజు, నరహరి, సత్యనారాయణ, శేఖర్‌గౌడ్, లక్ష్మణ్, నాయకులు, గ్రామకమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రీయదృక్పథం కలిగి ఉండాలి


ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న ముఖ్య అథితులు తదితరులు

**నర్సాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:**
జిల్లాస్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి, శ్రీపాద ట్రస్ట్ ఫౌండర్ శ్రీధర్‌గుప్తా, శివంపేట ఎంఈఓ బుచ్చానాయక్‌లు అన్నారు, శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనంలో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ డాక్టర్ నరసింహారెడ్డి శ్రీపాద ట్రస్ట్ ఫౌండర్ శ్రీధర్‌గుప్తా, ఎంఈఓ బుచ్చానాయక్‌లు హాజరై చెకుముకి టాలెంట్ టెస్టుల ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక కన్వీనర్ చంద్రశేఖర్, రమేష్, రాజు, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## ఆవంచలో నారుమడి పెంపకంపై ప్రదర్శన


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు రైతులు తదితరులు

**నర్సాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌మండలం ఆవంచగ్రామంలో మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీవిద్యార్థులు రావే(ఆర్ఏడబ్ల్యుఈపి) కార్యక్రమంలో భాగంగా ఆవంచలోని రైతులకు నారుమడి పెంపకంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు మాట్లాడుతూ పంటల్లో మొక్క దశలో ఏమైనా పోషకాల లోపాలుంటే వాటిని సరిచేయడానికి ఏ ఎరువులు వాడాలి, ఎంత మోతాదులో ఎరువులు అందించాలి, కలుపుమొక్కల నివారణకై ఏ కలుపుమందులు వాడాలి వంటి విషయాలపైన రైతులకు క్లుప్తంగా వివరించారు. పంటల సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు అంజలి, కావ్య, శ్రీదేవి, సాహిత్య, ప్రసన్న, రైతులు లక్ష్మణ్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో ఎవరు?...

**నర్సాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:**
ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి నాటినుండి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి జోరందుకుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సర్పంచ్‌బరిలో ఎవరు నిలుస్తారని ఆయాపార్టీల నాయ కులు తర్జనభర్జనలు పడుతున్నారు. ఈమేరకు ఆయాపార్టీల నాయకులు రిజర్వేషన్లకు అనుకూలంగా ఉన్న సర్పంచ్ పదవి పోటీలకు నాయకులను బరిలో నిలిపేందుకు సమాయత్తమవుతున్నారు. అంతేగాక వార్డు సభ్యుల ఎన్నికలకుసైతం అభ్యర్థులను ఎంపిక చేసుకుంటున్నారు. అయితే ఈ స్థానికసంస్థల ఎన్నికలు మూడువిడతలుగా జరగనుండగా, మండలం మూడోవిడతలో స్థానికసంస్థల ఎన్నికలు జరగనున్నాయి. దీనిలో భాగంగా డిసెంబర్ 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు తెలుపగా అప్పటివరకు స్థానికసంస్థల సర్పంచ్ ఎన్నికలబరిలో నిలిచే అభ్యర్థులను ఖరారు చేసుకుంటున్నారు. ఈస్థానిక సర్పంచ్‌ల ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థులు విజయంసాధిస్తారో వేచి చూడాల్సిందే మరి.